ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

ఖానాపూర్/ఖానాపూర్ టౌన్, జూలై 3 :గురు పౌర్ణమి సందర్భంగా ఖానాపూర్‌లోని సాయి బాబా ఆలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అల యంలో అర్చకుడు సహస్రనామర్చన నిర్వహిం చారు. అనంతరం ఆలయంలో ఉత్సవమూర్తి పల్లకీ సేవ నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకుడు భూక్యా జాన్సన్ నాయక్ ఆలయంలో నాయకు లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుడు రామకృష్ణ, మల్లేశ్, నాయకులు పాల సంతోష్, బల్గం రమేశ్, సాడిగె ప్రసాద్, కాలేరి దివాకర్, సల్ల వంశీ, సంద రాకేశ్, గాజుల అజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌టౌన్ : సాయిసన్నిధానంలో భక్తులు

దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, జూలై 3 : మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అర్చకుడు రాజేశ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఖానాపూర్ : సాయిబాబాకు పూజలు చేస్తున్న భక్తులు

ఐటీడీఏ పీవో చాహత్ బజ్‌పాయ్, కలెక్టర్ వరుణ్‌రెడ్డిని సన్మానిస్తున్న మెస్రం వంశీయులు

నాగోబాను దర్శించుకున్న పీవో, నిర్మల్ కలెక్టర్

ఇంద్రవెల్లి, జూలై 3 : ఐటీడీఏ పీవోగా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్‌పాయ్, నిర్మల్ కలెక్టర్ వరుణ్‌రెడ్డి మండలంలోని కేస్లా పూర్ నాగోబా ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఈ సందర్భంగా మెస్రం వంశీయుల ఆధ్వర్యంలో వారికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెస్రం రేణుకా నాగ్‌నాథ్, మెస్రం వంశీయుల పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్‌పటేల్, జడ్పీటీసీ ఆర్కా పుష్పలత, నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారాం, మెస్రం వంశీయులు బాజీరావ్‌పటేల్, దాదారావ్, దేవ్‌రావ్, మాణిక్‌రావ్, ఆనంద్‌రావ్, ఆదివాసీ సంఘాల నాయకులు సిడాం భీంరావ్, సాగర్, పెందూర్ గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ అధికారుల తనిఖీలు

దస్తురాబాద్, జూలై 3 : మండ ల కేంద్రంలోని టౌన్ ఫీడర్‌లో రీడింగ్‌లో నష్టం రావడం తో సోమవారం విద్యుత్ శాఖ అధికా రులు, సిబ్బంది పోల్ టూ పోల్ తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీ ల్లో 12 మందిపై కేసులు నమోదు చేసి,రూ. 25 వేల జరిమాన విధిం చినట్లు ఏఈ కెశెట్టి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఆరు బృందాలతో 14 మంది అధికారులు, సిబ్బందితో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. 472 మీటర్లను తనిఖీ చేసి 184 మీటర్లకు లాక్ వేసినట్లు పేర్కొన్నారు. అక్రమ విద్యుత్ వాడకం నేరామని, ఇలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని ఆయన హెచ్చరించారు.ఈ తనిఖీల్లో సబ్ ఇంజినీర్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

రీడింగ్ నమోదు చేసుకుంటున్న సిబ్బంది

కేసీఆర్‌తోనే సంస్కృతి సంప్రదాయాలకు గుర్తింపు

రామ్‌సింగ్ మహారాజ్‌కు శాలువాతో సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు జాన్సన్‌నాయక్

ఇంద్రవెల్లి, జూలై 3 : ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే అన్ని కులాలకు చెందిన వారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని బీఆర్ఎస్ నాయకులు భూక్యా జాన్సన్ నాయక్ పేర్కొన్నారు. మండలంలోని అందునాయక్ తండాలోని జ్వాలాముఖీ దేవి ఆలయంలో సోమవారం సాయంత్రం ప్రత్యేక పూజలు చేసి దేవిని దర్శించుకున్నారు. అనంత రం ఆలయ మహారాజ్ రామ్‌సింగ్ మహారాజ్‌ను కలిశారు. రామ్‌సింగ్ మహారాజ్‌కు ఆయన శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించారు. వైస్ ఎంపీపీ పడ్వాల్ గోపాల్‌సింగ్, ఇంద్రవెల్లి మాజీ సర్పంచ్ కోరెంగా సుంకట్‌రావ్, ఇంద్రవెల్లి ఉపసర్పంచ్ టేహెరే గణేశ్, మండల కోఆప్షన్ సభ్యులు మీర్జా జిలానీబేగ్, మాజీ వైస్ ఎంపీపీ నర్వట్ల విజయ్ కుమార్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ మసూద్, నాయకులు జాదవ్ ప్రకాశ్, సత్యా నంద్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

ఖానాపూర్ టౌన్, జూలై 3 : ఖానాపూర్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చింటు ను బీఆర్ఎస్ నాయకుడు భూక్యా జాన్సన్ నాయ క్ పరా మర్శించారు. పాల సంతోష్, బల్గం రమేశ్, సాడిగె ప్రసాద్, కాలేరి దివాకర్, సల్ల వంశీ, సంద రాకేశ్, గాజుల అజయ్, రాజు, కారింగుల సుమన్ తదితరులున్నారు.

పాఠశాలలో వైద్య శిబిరం

ఇంద్రవెల్లి, జూలై 3 : మండలకేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఇంద్రవెల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులకు సికల్ సెల్ అనీమియా వైద్య పరీక్షలు నిర్వహిం చారు. వైద్యులు శ్రీకాంత్, హెచ్ఎం గోపాల్‌సింగ్ తీలావత్, జాదవ్ శ్రీనివాస్, బాల్‌రాం, ఏజాజ్, రమేశ్ పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా చూడండి

ఖానాపూర్ రూరల్, జూలై 3 : ప్రతి గ్రామం లో సీజనల్ వ్యాధుల నియంత్రణకు జాగ్రత్తలు పాటించాలని ఖానాపూర్ ఎంపీడీవో బాలె మల్లేశం సూచించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో సీజనల్ వ్యాధులు నియంత్రణ కు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులకు ఎప్పటికప్పుడు గ్రామాలలో పారి శుధ్య పనులు చేపట్టేలా చూడాలన్నారు. ఎంపీవో చంద్రశేఖర్, వైద్యులు శివ, కృష్ణ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌రూరల్ : మాట్లాడుతున్న ఎంపీడీవో బాలె మల్లేశం

ఖానాపూర్‌రూరల్ : హాజరైన వివిధ శాఖల అధికారులు, సిబ్బంది

జాగ్రత్తలు తీసుకోండి

ఖానాపూర్ రూరల్, జూలై 3 : సీజనల్ వ్యాధు లు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అధికారు లకు తహసీల్దార్ రాజమోహన్ సూచిం చారు. ఖానాపూర్‌లోని తహసీల్ కార్యాలయంలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భం గా అధికారులు పలు అంశాలపై చర్చించారు. ఆయా శాఖలకు సంబంధించిన సమస్యలపై ధర ఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీవో బాలె మల్లేశం, ఎంపీవో చంద్రశేఖర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, నీటిపారుదల శాఖ జేఈ ఉదయ్, సూపార్ వైజర్ సుజాత పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించాలి

పెంబి, జూలై 3 : సీజనల్ వ్యాధులపై అప్రమ త్తంగా ఉండాలని ఎంపీడీవో సుధాకర్ రెడ్డి పేర్కొ న్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాల యంలో సీజనల్ వ్యాధుల నియంత్రణపై అధి కారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ఆరికట్టేందుకు తగిన చర్యలు తీసుకో వాలని సూచించారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధు లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వేడివేడి ఆహారం తీసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. తహసీల్దార్ శ్రీధర్, ఎంపీవో చిక్యాల రత్నాకర్‌రావు, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఐసీడీ ఏస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెంబి : మాట్లాడుతున్న ఎంపీవో రత్నాకర్‌రావు

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

దస్తురాబాద్, జూలై 3 : పరిశుభ్రత పాటిస్తేనే ఆరోగ్యంగా ఉంటారని దస్తురాబాద్ హెచ్ఈవో వేణుగోపాల్ పేర్కొన్నారు. సోమవారం కేజీబీవీ పాఠశాలలో సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఎస్వో తిరుపతి, హెచ్ఈ జయలలిత, పీఈటీ రాధ, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

దస్తురాబాద్, జూలై 3 : దశాబ్ది ఉత్సవాల్లో గొడిసెర్యాల ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు తుంగూరి వెంకట్రాజం ఉత్తమ ఉపాధ్యాయుడిగా జిల్లా స్థాయిలో అవార్డు అందుకున్నారు. కాగా సోమవారం పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు మల్లయ్య ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, నాయకులు వెంకట్రాజం దంపతులకు సన్మానించారు. సర్పంచ్ ఒడిసె పోశవ్వ, ఉప సర్పంచ్ మాణిక్‌రావు, కాంప్లెక్స్ హెచ్ఎం ఈశ్వర్, పాఠశాల చైర్మన్ రాజేందర్, ఉపాధ్యాయులు, సీఆర్పీలు తిరుపతి, లింగన్న, దాత శ్రీధర్ బాపు, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రాజం దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు